# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

శనివారం | 5 | జులై | 2025 | పేజీలు: 5




సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు

5

# అటవీ ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలి



## నక్షత్ర హాస్పటల్‌లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### మెడికల్ సర్వీసుల పై ఆరా

**ఆదిలాబాద్ బ్యూరో జులై 4, (ప్రజా జ్యోతి):** జిల్లా కేంద్రంలోని నక్షత్ర హాస్పిటల్‌ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, చికిత్సా విధానాలు, రోగులకు అందిస్తున్న సౌకర్యా లు, తదితర అంశాల పై వైద్యా ధికారులు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యుల వివరాలు,

..మిగతా 2లో



2

..మిగతా 4లో

# దళితుల భూముల్లో దౌర్జన్యమా..

4

- మంత్రి ముఖ్య అనుచరుడి ఆగడాలు
- అధికారుల సాయంతో భాదితుల భూములు లాగేసుకునే కుట్ర
- న్యాయం చేయాలంటూ భాదితుల వేడుకోలు



# నక్షత్ర హాస్పటల్ లో కలెక్టర్ ఆక స్మిక తనిఖీ

మొదటి పేజీ తరువాయి...



చార్జెస్ బోర్డులు, కంప్యూ టరైజ్డ్ బిల్లింగ్ వ్యవస్థ స్కా నిం గ్, డయాగ్నస్టిక్ సర్వీసుల ప్ర మాణాలు, ఆరోగ్య శ్రీ , ఇతర ఆరోగ్య బీమా సేవలు, డ్రగ్స్ రిజిస్టర్ మెడికల్ నిల్వల ని ర్వాహణ , రిజిస్టర్లు పరిశీలిం చారు కలెక్టర్ ఆసుపత్రికి విచ్చే సిన రోగులతో స్వయంగా మా ట్లాడి, వారు పొందుతున్న వై ద్య సేవలపై అభిప్రాయాలు తీసుకున్నారు. ప్రజల ఆరోగ్యం పై ఆసుపత్రుల భాద్యతను గు ర్తుచేసే విధంగా, అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు నిబంధనలు పా టిస్తూ పారదర్శకంగా సేవలం దించాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కొన్ని లోపాల ను గుర్తించిన కలెక్టర్ ఆసుపత్రి యాజమాన్యానికి తగిన సూచ నలు చేశారు. హాస్పిటల్ లో కార్డియాక్ కన్సల్టెంట్ డాక్టర్ పే రును డీఎంహెచ్వో ఆఫీసులో రిజిస్టర్ చేయనందుకు నోటీసు జారీ చేయాలని డిఎంహెచ్ఓ కి ఆదేశం ఇవ్వడం జరిగింది. విసిటింగ్ డాక్టర్స్ పేరుని విధి గా డిఎంహెచ్ఓ కార్యాలయం లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రోగులకు సంబంధించిన బిల్లు ను ప్రింటేడ్ కాపీలో ఇవ్వాలని సూచించారు. రేట్ చాట్ ను స్పష్టంగా రెండు భాషలో పేషెంట్ కి స్పష్టంగా కనబడేటట్టు ప్రదర్శించాలని, రేట్ చాట్ కంటే అధిక బిల్లు తీసుకుంటే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఆరోగ్య శ్రీ కార్డు సేవల. ఇన్స్యూరెన్స్ పై పూర్తిగా రోగికి , వాళ్ళకి సంబంధించిన వారికి అవగాహన కలిగించా లని సూచించారు.స్కానింగ్ సర్వీసులకు సంబంధించిన అ ధికారిక సర్టిఫికేట్లు , లింగ నిర్ధా రణ నిషేధం బోర్డు ప్రదర్శించా లని సూచించారు, మెడికల్ షాప్ ను తనిఖీ చేసి లైసెన్స్ కలిగిన ఫార్మాసిస్ట్ పని చే యాలని, షెడ్యూల్ %శ% క్యాటగి రికి సంబందించిన మందులకు లైసెన్స్ లేదని, షెడ్యూల్ %ఎ% 1 రిజిష్టర్ మెయింటైన్ చేయక పోవడం, తదితర పరిశీలనలో ఈ లోపాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, హాస్పిటల్ యాక్ట్ కి విరుద్ధంగా ప్రవర్తించే హాస్పిటల్స్ పై అవసరమైతే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. నియ మ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆన్నారు. ప్రజ లకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశా రు. ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం పొందిన వ్యక్తి నుండి సమా చారం తీసుకున్న కలెక్టర్ అంత కుముందు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్యం చేయించుకున్న వ్యక్తితో కలెక్టర్ ఫోన్ ద్వారా మాట్లాడారు. వైద్యసేవల విష యంగా వివరాలు అడిగి తెలు సుకున్నారు. అలాగే, ఏవైనా అధిక ఫీజులు వసూలు చేశా రా అనే ప్రశ్నకు, సదరు వ్యక్తి “అలాంటిదేమీ లేదని, వైద్య సేవలు మెరుగ్గా అందిం చార ని” వెల్లడించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా వైద్యాధికారి న రేందర్ రాథోడ్, శ్రీధర్, డాక్టర్ సందీప్ ఐత్వార్, డాక్టర్ శిల్ప, ఆరోగ్య శ్రీ టీమ్ లీడర్, తది తరులు ఉన్నారు.

## బిజెపి నూతన అధ్యక్షుడు న్యాయవాది



**బెల్లంపల్లి, జూలై 4 (ప్రజాజ్యోతి):** తెలంగాణ బిజెపి నూతన అధ్యక్షుడు న్యాయవాది రామచంద్ర రావు ఎన్నికైనందుకు గాను బెల్లంపల్లి బిజెపి నాయకురాలు నల్లుల సంగీత మోడీ క్యాంటీన్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి బార్ అసోసియేషన్ అడ్వకేట్ లకి భోజనం ఏర్పాటు చేసి స్వీటు ఇవ్వడం జరిగింది,ఈ సందర్భంగా మాట్లాడుతూ మా యొక్క న్యాయవాది అయినందుకు తను అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు అన్న కి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇంకా ఉన్నత శిఖరాలు అధిగమించాలని కోరుకుంటూ నల్లుల సంగీత బెల్లంపల్లి బార్ అసోసియేషన్ న్యాయవాదులు అందరూ కృతజ్ఞతలు తెలియజేశారు.

# అటవీ ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి , జులై 4 ,( ప్రజాజ్యోతి ):** జిల్లాలోని మారుమూల అటవీ, గిరిజన ప్రాంతాల ప్రజలకు రవాణా, మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరిచే దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి అటవీ కమిటీ (డి ఎల్ సి) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అటవీ, రెవెన్యూ, ఆర్అండ్బీ, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు పాల్గొన్నారు. మొత్తం 16 రహదారి ప్రాజెక్టులపై ఈ సమావేశంలో చర్చించగా, అందులో 9 ప్రాజెక్టులకు అటవీ అనుమతులు మంజూరయ్యాయి. మిగిలిన 7 ప్రాజెక్టుల విషయంపై డాక్యుమెంటేషన్, నివేదికలు పూర్తి చేయాల్సిన కారణంగా పరిశీలనను వాయిదా వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అటవీ చట్టాలను పాటిస్తూ గ్రామాల మధ్య రహదారి కనెక్టివిటీ, విద్యుత్, ఆరోగ్య సేవలు వంటి మౌలిక వసతుల కల్పనపై ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రాజెక్టులు చేపట్టే ముందు పరివేశ్ పోర్టల్ ద్వారా అటవీ అనుమతులకు సంబంధిత శాఖలు దరఖాస్తు చేయాలని, అవసరమైన మ్యాపులు, డీపీఆర్‌లు సమగ్రంగా సమర్పించాలని సూచించారు. అలాగే కడెం మండలం మైసంపెట్ గ్రామాన్ని పునరావాస గ్రామంగా అభివృద్ధి చేయడానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రతి కుటుంబానికి మని ప్యాకేజ్, అటవీ హక్కుల చట్టం కింద సాగు భూములకు పట్టాలు అందించే ప్రక్రియను ప్రారంభించామని పేర్కొన్నారు. పునరావాస గ్రామంలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, అటవీ అధికారులు నాగిని భాను, రేవంత్ చంద్ర, ఆర్డీవో రత్న కల్యాణి, ఆర్ అండ్ బీ ఈఈ నర్సయ్య, విద్యుత్ శాఖ ఎస్ఈ సాలియ నాయక్, గిరిజన సంక్షేమ అధికారి అంబాజి, ఏడీ ఎస్ఎల్ఆర్ సుదర్శన్, తహసీల్దార్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో మొక్కలు నాటిన డిఎల్పిఓ



**ఖానాపూర్ జూలై 4( ప్రజా జ్యోతి ) :** ఖానాపూర్ మండలం బిర్నంది హైస్కూల్లో వన మహోత్సవంలో భాగంగా నిర్మల్ జిల్లా డిఎల్పిఓ అజీమ్ ఖాన్ తోపాటు మండల పంచాయతీ అధికారి చిక్యాల రత్నాకర్ రావు పంచాయతీ కార్యదర్శి దేవేందర్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు జి.లక్ష్మి వరప్రసాద్ ఉపాధ్యాయుల ప్రకాష్ ప్యాసింజర్ నారాయణ రాఘవేందర్ వనజ రాజశేఖర్ అనూష కారోబార్ హరీష్ రాజు ఐకెపి సాగర్ తో పాటు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు ఈ సందర్భంగా డి ఎల్ పి ఓ మాట్లాడుతూ విద్యార్థులు తమ అమ్మ పేరా మొ క్కలు నాటి వాటిని కాపాడే బాధ్యతలు తీసుకోవాలని కోరారు బీర్నంది గ్రామంలో గల పలు పంచాయతీ సమస్యలను డిఎల్పిఓ ఎంపీ ఓలు పరిష్కరించారు.

# నకిలీ పోలీస్ అరేస్ట్



**ఆదిలాబాద్ బ్యూరో జులై 4, (ప్రజా జ్యోతి):** పోలీసు నంటూ చెప్పుకుంటూ తిరుగుతున్న ఓ నకిలీ పోలీస్‌ను అసలీ పోలీసులు పట్టుకున్నారు.గుడి హత్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ నిర్వ హిస్తున్న పోలీసు సిబ్బందికి అ నుమానాస్పదంగా కనిపించిన ఒక వ్యక్తిని విచారించగా, ఆ వ్యక్తి నార్నూర్ కు చెందిన నిం దితుడు కుడ్మేతే నాగొరావ్ (30) అని, అతనిని విచారించగా అతని మొబైల్ ఫోన్ లో పో లీసు యూనిఫామ్ ధరించి ఉ న్నటువంటి తన ఫోటోలను ప్ర జలను మోసం చేసే ప్రయత్నం చేశాడని, అతనిపై గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి, అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం జరిగింద ని ఇచ్చోడ సిఐ బండారి రాజు తెలిపారు. గురువారం గుడిహ త్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుడిహత్నూర్ ఎక్స్ రోడ్ వద్ద నిందితుడు అనుమానాస్ప దంగా ఉండగా అతనిని అరె స్టు చేసి విచారించగా, విచారణలో నిందితుడు తెలిపిన వివ రాల ప్రకారం పోలీస్ డ్రెస్ ఉన్న టువంటి యూనిఫామ్ లోఉన్న ఫోటోను జేబులో ఉంచుకొని, వాట్సాప్ లో ఆ ఫోటోని కనబ డే విధంగా ఉంచుకొని, ప్రజల వద్ద డబ్బులు వసూలు చేశాన ని పేర్కొన్నాడని తెలిపారు. నకిలీ పోలీసుగా ప్రవర్తిస్తూ ప్ర జలను మోసం చేస్తున్న ఇతని పై కఠిన చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఇతని వద్ద నుండి మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకోవడం జరిగిం దని తెలిపారు. ఈ కార్యక్రమం లో గుడిహత్నూర్ ఎస్సై మధు కృష్ణ, సిబ్బంది తదితరులు పా ల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు

### ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పిల్లల అభివృద్ధికి ప్రోత్సాహం
### ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు ధీటుగా ఉండాలన్న ఆలోచనతో
### టై మరియు బెల్ట్ అందించిన గ్రామస్థులు రామిళ్ల రమేష్, గడమల్ల లత



**కాగజ్ నగర్ రూరల్, జూలై 4 (ప్రజాజ్యోతి ):** కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ మండలంలోని భట్టుపల్లి ప్రాథమిక పాఠశాలలో నేడు 2025–26 విద్యాసంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు ధీటుగా తయారుచేయాలన్న ఆలోచనలతో ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పాటు పడాలి అని తెలియచేస్తూ గ్రామస్థులైన రామిళ్ళ రమేష్, గడమల్ల లత పాఠశాలలోని 115 మంది పిల్లలకు సరిపడ టై మరియు బెల్ట్ పాఠశాల ప్రదానోపాధ్యాయులుకు ఇప్పించారు. అనంతరం కార్యక్రమం ఏర్పాటు చేసి కాగజ్ నగర్ మండల తహశీల్దార్ మధూకర్, రూరల్ ఎస్సై సందీప్ చేతుల మీదుగా 115 మంది విద్యార్థులకు టై మరియు బెల్ట్ లను అందించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉప సర్పంచ్ బాస్కర్ల శ్రీనివాస్, గ్రామ యువకులు పర్వతి తిరుపతి, మారిశెట్టి రాజేష్, పాత్రె వర్ష, మల్లీశ్వరి, రమ్యశ్రీ, బెల్క రవి, గడమల్ల రంజిత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్ము లక్ష్మీనారాయణ, జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, ఉపాధ్యాయులు, సత్యనారాయణ, పుష్పలత, విలాస్ గార్లు పాల్గొన్నారు.

# ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి గొర్రెలు పంపిణీ



ఆదిలాబాద్ బ్యూరో జులై 4, (ప్రజా జ్యోతి): ఆదిలాబాద్ రూరల్ మండలం లోని భీంసరి గ్రామానికి చెందిన సిరిపురే వశంత్ అనే కౌలు రై తు గతమూడు సంవత్సరాల క్రితం ఆత్మహత్య చేసుకున్న బాధిత కుటుంబానికి రూరల్ డెవలప్ మెంట్ సర్వీస్ సొసైటీ (ఆర్ డి ఎస్ ఎస్ ) వారి ఆర్థిక సహకారంతో రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న ఆధ్వర్యంలో40 వేల రూపాయల విలువ గల గొర్రె లను పంపిణి చేశారు. ఈ కు టుంబానికి జీవనోపాధి అవకా శాలు పొందడానికి ఈ గొర్రెలు పెంపకం ద్వారా సంతతి పున రుత్పత్తి చెందుతు వీటి ద్వారా వచ్చే ఆదాయంతో వీరి పిల్లల కు ఉన్నతమైన విద్య అవాలం బానా, వైద్యాపరంగా, కొంత కొంత కుటుంబం ఆర్థికంగా ఎద గడానికి అవకాశం ఉంటుంద ని, ఈ కుటుంబానికి గొర్రెలు పంపిణి చేయడంతో నెలసరి ఆదాయం కూడా పెరుగు తుం దని ఆయన అన్నారు. రైతు స్వరాజ్య వేదిక ఆధ్వర్యంలో రైతు ఆత్మహత్య చేసుకున్న బాధిత కుటుంబాలకు గేదెలు, మేకలు, ఆవులు, గొర్రెలు, పిం డిగిర్నీ, కుట్టుమిషిన్స్, కిరాణా షాప్, వీటి ద్వారా ఈ కుటుం బాలకు ఎన్నో విధాలుగా ఆర్థి కంగా ఎదగడానికి వీరి పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచు కొని ఎన్నో విధాలుగా బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం చేస్తూనే ఉందని ఆయన అ న్నారు. ఇందులో కిసాన్ మిత్ర ఫీల్డ్ కో ఆర్డినేటర్ ఆవుల రాకే ష్ తో పాటు గణేష్, స్వామి, చంద్రకళ తదితరులు పాల్గొ న్నారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి



బెల్లంపల్లి, జూలై 04(ప్రజాజ్యోతి): మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం కేంద్రంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు జరిగింది, ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తొలి అమరుడుగా దొడ్డి కొమురయ్యను స్మరించుకుంటారు. దొడ్డి కొమురయ్య గురించి దొడ్డి కొమురయ్య 1927 ఏప్రిల్ 3న జనగామ జిల్లాలోని కడవెండి గ్రామంలో జన్మించారు. నిజాం నిరంకుశ పాలన, భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ రైతాంగ పోరాటంలో ఆయన కీలక పాత్ర పోషించారు. 1946 జూలై 4న కడివెండిలో దొరల గడిని ముట్టడించే క్రమంలో దొరల గుండాల తూటాలకు బలయ్యారు. ఆయన మరణం తెలంగాణ సాయుధ పోరాటానికి ఒక మలుపు తిప్పింది.వర్ధంతి కార్యక్రమాలు ప్రతి సంవత్సరం దొడ్డి కొమురయ్య వర్ధంతిని తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లు అర్పిస్తారు. ఈ కార్యక్రమంలో కాసిపేట మండల యాదవ్ సంఘం అధ్యక్షుడు ముత్యాల. రాజమౌళి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రత్నం ప్రదీప్ మల్కేపల్లి యాదవ సంఘం అధ్యక్షుడు కసిడి శ్రీనివాస్ యాదవ్ మడావి వెంకటేష్ కాసిపేట్ మండల ఆదివాసి సేన అధ్యక్షుడు ముత్యాల నాగేష్ యాదవ్ నందం నాయకులు, ప్రజలు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## కాలనీలో వర్షం నీటి నిల్వపై వివాదం

కాగజ్ నగర్ టౌన్, జూలై 4 (ప్రజాజ్యోతి ): కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని కాపువాడ 06వ వార్డులో వర్షపు నీటి నిల్వ సమస్యపై పెద్ద ఎత్తున గందరగోళం నెలకొంది. వర్షాల సమయంలో అక్కడున్న కచ్చా నాళి ద్వారా నీరు ప్రవహిస్తూ బట్టుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని తాడిచెట్ల సమీప నివాసాల్లోకి మురికి నీరు చేరుతుందన్న ఫిర్యాదుల నేపథ్యంలో మున్సిపల్ అధికారులు జేసీబితో వచ్చారు. మురికి నీటిని మళ్లించేందుకు కొత్తగా ప్లాట్ల మధ్యగా కాలువ తవ్వేందుకు ప్రయత్నించగా, స్థానిక మాజీ కౌన్సిలర్ పిర్సింగుల జైచందర్ స్థానిక యువకులతో కలిసి తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్లాట్ల మధ్య కాలువ తవ్వడం తగదు, శాశ్వత పరిష్కారం కోసం ఆలోచించాలి అంటూ అధికారులను నిలదీశారు. ఈ హఠాత్ పరిస్థితుల మధ్య కమిషనర్ రాజేందర్ అక్కడ పని ప్రారంభించకుండానే వెనుదిరి గారు. ఈ పరిస్థితుల్లో స్థానికుల్లో అసంతృప్తి, అధికారుల పనితీరుపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.



# విద్యాసంస్థల్లో తనిఖీలు నిర్వహించిన కలెక్టర్





ఆదిలాబాద్ బ్యూరో జులై 4, (ప్రజా జ్యోతి) జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్ర వారం రాత్రి జిల్లా కేంద్రం లోని వివిధ రెసిడెన్షియల్ విద్యాసం స్థలను ఆకస్మికంగా తనిఖీ చే శారు. విద్యార్థులకు అందుతు న్న విద్యా , మౌలిక సదుపా యాల పరిరక్షణపై ప్రత్యేక దృష్టితో ఈ తనిఖీలు చేపట్టా రు.మొదటగా, గిరిజన సంక్షేమ బాలురు పాఠశాల, కళాశాల (టి డబ్లు ఆర్ జే సి ) ను సంద ర్శించి తరగతుల గదుల్లో వి ద్యార్థులు చదువు తున్న తీరును పరిశీలించారు. అలాగే డార్మెటరీలు, టాయిలెట్లు తదితర వసతుల పై ఆరా తీ శారు. అవసరమైన అభివృద్ధి పనులపై అక్కడి సిబ్బం దికి సూచ నలు చేశారు. అనంతరం అనుకుంట మున్సిపల్ పరిధిలోని మహాత్మ జ్యోతిబా పులే తెలంగాణ బ్యాక్వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల ను తనిఖీ చేశారు. అక్కడ డ్రెయినేజ్ సమస్యలు, రోడ్డు సదుపా యాల లేకపోవడం, వీధి దీపాల లేమి వంటి అంశా లను గమనించిన కలెక్టర్ సంబంధిత అధికారులతో చర్చించి తక్షణమే ప్రత్యా మ్నాయ ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. తదనంతరం తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ , కళాశాల ను కూడా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులకు అందుతున్న వసతులు, పరిసరాల పరిశు భ్రత తదితర అంశాలపై సమీక్ష జరిపారు. ఈ తనిఖీల నేపథ్యంలో, జిల్లా కలెక్టర్ విద్యార్థుల భద్రత, అభ్యాసం, మౌలిక వసతుల మెరుగుదల కోసం అధికారులు నిరంతరం నిఘా ఉంచాలని, అవసరమైన చర్యలు వేగంగా చేపట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్ శ్రీ రాజర్షి షా గారు శుక్రవారం రాత్రి జిల్లా కేంద్రంలోని ముఖ్యమైన రెసిడెన్షి యల్ విద్యాసంస్థలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల సందర్భంగా విద్యార్థులతో ప్రత్యక్షంగా మా ట్లాడి, వారు ఎదుర్కొంటున్న సమస్యలు, అవసరాలు, అభిప్రా యాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. మొద టగా గిరిజన సంక్షేమ బాలురు పాఠశాల కళా శాల తరగతి గదిలో చదువుకుంటున్న విద్యా ర్థులతో మాట్లాడారు. "మీరు ఎలా చదువుతున్నారు?", "ఇక్కడ సౌకర్యాలు సరిపోయాయా?", "అధ్యాపకులు పాఠాలు బాగా చెప్తున్నారా?" వంటి ప్రశ్నలు అడిగి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ లోనూ కలెక్టర్ విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడారు. వారికి లభిస్తున్న భోజన విధానం, అధ్యాపకుల సహకారం, గ్రంథాలయ వనరుల గురించి ఫీడ్బ్యాక్ తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "మీరు దేశ భవిష్యత్తు. మీరు బాగా చదవాలి. ఏ సమస్యైన ధైర్యంగా చెప్పాలని , నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.ఆయా విద్యా సంస్థల ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## ప్రశంసా పత్రాల అందజేత



బోథ్, జులై 4 (ప్రజా జ్యోతి): అంతర్జాతీయ యోగా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జూన్ 21న నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయుష్ విభాగం ఆదిలా బాద్ ఆధ్వర్యంలో శుక్రవారం యోగ పోటీలో పాల్గొన్న వివేకా నంద, సోనాల పాఠశాలల విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందించారు.

## తుల శ్రీనివాస్ వెల్ఫేర్ సొసైటీ తరపున తక్షణ ఆర్థిక సహాయం అందజేత



బోథ్, జులై 4 (ప్రజా జ్యోతి): సొనాల మండల లోని రాజన్న పల్లె గ్రామానికి చెందిన ప్రభాకర్ అనే యువ కుడికి యాక్సిడెంట్ జరిగి తీవ్ర గాయాల పాల య్యారు. దీంతో హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నరు. విషయం తెలుసుకున్న తుల శ్రీనివాస్ వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు ఇర్ల అభిలాష్ శుక్రవారం ఆసుపత్రికి వెళ్ళి పరామ ర్శించి ఆర్థిక సహాయాన్ని అందించినట్లు తెలిపారు. యువ నాయ కుడు ఈర్ల అభిలాష్. ముఖ్యంగా తుల శ్రీనివాస్ వెల్ఫేర్ సొసైటీ బెస్ట్ ఫ్రెండ్స్ గ్రూప్ భవిష్యత్తులో అందరం కలిసి ఎల్లవేళలా తోడుంటామని హామీ ఇచ్చినట్టు తెలిపారు.

## హైదరాబాద్ బయలుదేరిన తాండూర్ కాంగ్రెస్ నాయకులు



బెల్లంపల్లి, జూలై 4 (ప్రజాజ్యోతి ): ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన హైదరాబాద్ లో నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుల ఆత్మీయ సమ్మేళనానికి శుక్రవారం తాండూర్ మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బయలు దేరి వెళ్లారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులకు అధినాయకులు దిశానిర్దేశం చేయనున్నారని కాంగ్రెస్ శ్రేణులు చెప్పారు.

## స్థలం సర్వే చేసి నివేదిక అందించాలి

### ఎమ్మార్వోకు వినతించిన జేఏసీ కమిటీ




ఖానాపూర్, జూలై 4 (ప్రజాజ్యోతి ) : యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ జేఏసీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో సుజాత ని జేఏసీ కమిటీ కలిసి 110 ఎకరాల స్థలం తొందరగా సర్వే చేయాలని కోరారు ఈ మేరకు భూమికి సంబంధించిన పత్రాలను అందజేశారు ఎమ్మార్వో త్వరగా సర్వే చేసి పూర్తి నివేదిక పై స్థాయి అధికారులకు పంపిస్తానని సానుకూలంగా స్పందించారు ఈ కార్యక్రమం లో గౌరవ అధ్యక్షులు సాగి లక్ష్మణ రావు కన్వీనర్ నంది రామయ్య కో - కన్వీనర్ లు ఆకుల శ్రీనివాస్ బిసి రాజన్న కొం డాడి గంగారావు ప్రధాన కార్యదర్శి కాశివేణి ప్రణయ్ కోశాధికారి ఎనగందుల నారాయణ సభ్యులు కొక్కుల ప్రదీప్. తోట సుమిత్. గాంధారి నరేంద్రనాథ్. రాపెల్లి రవీందర్. రాపెల్లి రాజు. గౌరికర్ రాజు. అడిదెల మహేందర్అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ కు బయలుదేరిన బెల్లంపల్లి కాంగ్రెస్ శ్రేణులు



**బెల్లంపల్లి, జూలై 04 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఆత్మీయ సమ్మేళనంకు శుక్రవారం బెల్లంపల్లి కాంగ్రెస్ నాయకులు బయలు దేరి వెళ్లారు. కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి , మాజీ కౌన్సిలర్ గెల్లి రాజలింగు , సీనియర్ నాయకులు దావ రమేష్ , ఓ బి సి కో చైర్మెన్ బండి లక్ష్మణ్ , ఏడవ వార్డ్ ప్రెసిడెంట్ జమిల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ , ఈశ్వర్ యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ వైస్ ప్రెసిడెంట్ పోచంపల్లి హరీష్ , మంచిరియల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బామనడ్లపల్లి భరత్ బెల్లంపల్లి మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బామండ్ల రాకేష్ వైస్ ప్రెసిడెంట్ ముత్తే నవీన్ మారపాక వంశీ శివ మరియు యువజన నాయకులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా సేవాగుణం చాటుకున్న మల్లన్న



**బెల్లంపల్లి, జూలై 04 (ప్రజాజ్యోతి):** తాండూరు మండలం కొత్తపల్లి చెందిన అన్నం మల్లేష్ (మల్లన్న) యాదవ్ తన పుట్టినరోజు సందర్భంగా గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ సెంటర్లో విద్యార్థులకు స్వీట్లు, నోటుబుక్కులు, పెన్నులు పంపిణీ చేసి సేవాగుణం చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత పుట్టినరోజు నాడు హంగు ఆర్బాటాలు లేకుండా తమకు తోచినంత నిరుపేదలకు సాయం చేయాలని సూచించారు.

## డా.నీలిమ వేణుగోపాలకృష్ణ దంపతులకు ఘన సన్మానం



**ఖానాపూర్, జూలై 4( ప్రజా జ్యోతి ) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం మస్కాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ వైద్య దంపతులు నీలిమ వేణుగోపాలకృష్ణలను డాక్టర్స్ డే ని పురస్కరించుకొని వివిధ సంస్థల వైద్యులు సన్మానించారు.వైద్య వృత్తి లో విశిష్ట సేవలందించి .నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ యం వో పనిచేసి ఉత్తమ వైద్యునిగా డా.వేణుగోపాలకృష్ణ పలు జాతీయ రాష్ట్ర జిల్లా స్థాయి అవార్డులు పురస్కారాలు పొందారు ఆయన సతీమణి.డా. నీలిమ సహకారంతో ఎన్నో మెడికల్ క్యాంపులు ,అవగాహన, సదస్సులు,రక్తదాన శిబిరాలు నిర్వహించి ప్రజల్లో మంచి గుర్తింపు పొందారు. ఈ కార్యక్రమంలో వివేక్ కృష్ణ ,ఉదయచంద్ర ,తో పాటు సొసైటీ అధ్యక్షులు ఆన్సర్ పాషా, సభ్యులు, శోభారాణి, ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మురళీధర్ సభ్యులు వివిధ వృత్తిలో ప్రాముఖ్యం ఉన్న డా.రామకృష్ణ ,డా.కృష్ణంరాజు, డా.సంతోష్,డా.సచిన్ డా.వరుణ్, డా.సుజనిత, డా.చంద్రిక, డా.స్రవంతి, డా.విద్యుల్లత, టీఎన్జీవో అధ్యక్షులు ప్రభాకర్ దేవారం అనిల్ రాజేశ్వర్ ఇతర వైద్య సిబ్బంది,కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల భూముల్లో దౌర్జన్యమా..

- మంత్రి ముఖ్య అనుచరుడి ఆగడాలు
- అధికారుల సాయంతో భాదితుల భూములు లాగేసుకునే కుట్ర
- న్యాయం చేయాలంటూ భాదితుల వేడుకోలు



**ప్రజాజ్యోతి జులై 04(చెన్నూరు):** దళిత నియోజకవర్గంలో మంత్రి రెడ్డి సామజిక వర్గానికే కొమ్ము కాస్తుండగా దళితులకే రక్షణ కరువైందనే ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. కోటపల్లి మండలం ఎడగట్ట గ్రామానికి చెందిన దళితుల భూములపై కన్నేసి వారి భూములు కాజేయాలనే కుట్ర పన్నిన చెన్నూరు పట్టణానికి చెందిన మంత్రి ముఖ్య అనుచరుడి వ్యవహారం ఆలస్యంగా వెలుగు చూడగా తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ఎడగట్ట గ్రామ శివారు సర్వే నెంబర్లు 19, 20, 21, 22, 24, 25లో గల 24ఎకరాల భూమిని ఓ మైనార్టీ వ్యక్తి వద్ద దుర్గం బుద్దులు 50ఏళ్ల క్రితం కొనుగోలు చేయగా, నేటికీ ఆయన వారసులు సాగు చేసుకుంటున్నారు. నాటి కాలంలో బుద్దులు రిజిస్ట్రేషన్ చేసుకోకపోవడంతో అదనుగా భావించిన మంత్రి ముఖ్య అనుచరుడు అధికారులను మభ్య పెట్టడంతో ఎలాంటి విచారణ చేపట్టకుండానే అధికారులు పట్టాలు మంజూరు చేయగా మంత్రి అనుచరుడు గత సంవత్సర కాలంగా ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు భాదితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ భూమిలో పెసరు విత్తనాలు చల్లగా చేలో మొలకెత్తాయని, అధికారుల సహకారంతో తమ పంట నాశనం చేయించడానికి, ఇదేంటని ప్రశ్నిస్తే మంత్రి పేరు వాడుకుంటూ అధికారులను మభ్య పెడుతూ, ఎవరూ తమకు సహకారం అందించకుండా చేస్తున్నాడని భాదితులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇదే మంత్రి ముఖ్య అనుచరుడు కొద్ది నెలల క్రితం చెన్నూరు పట్టణంలోని కుమ్మరి కుంట చెరువు సర్వేలోనూ బఫర్ జోన్ లో పలువురి ఇళ్ళు ఉన్నట్లు అధికారులు గుర్తించగా అతని ఇంటి సమీపంలో గల ఇళ్ల యజమానుల వద్ద భారీ వసూళ్లకు పాల్పడ్డట్లు ఆరోపణలు ఉన్నాయని, నేడు మంత్రి అండదండలతో దళితుల భూముల్లో దౌర్జన్యం చేస్తున్నాడని, దళిత నియోజకవర్గంలో దళితులకే రక్షణ కరువవుతున్నదనే విషయాన్ని గమనించి, మారుమూల ప్రాంతాల్లో మంత్రి దృష్టి సారించి, ఆయన అనుచరులు చేస్తున్న ఆగడాలకు అడ్డుకట్ట వేసి తమలాంటి రైతులను ఆదుకోవాలని భాదితులు మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని వేడుకుంటున్నారు.

### పంటసాగు చేసుకోనివ్వాలి

మా తాత 50ఏళ్ల క్రితమే కొనుగోలు చేసిన భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాం. మాకు మరో ఆధారం లేదు కాని చెన్నూరు పట్టణానికి చెందిన అధికారపార్టీ నాయకుడు మంత్రి ముఖ్య అనుచరుడు ఇటీవలే మేము వేసుకున్న పెసర పంటను నాశనం చేసి మాపైనే అక్రమ కేసులు బనాయించేందుకు ప్రయత్నం చేశాడు. ఆ భూమిలో వేసుకున్న పంట పండితేనే 6కుటుంబాలకు చెందిన వారమంతా బతకగలం. ఇప్పటికైనా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, అధికారులు సహకారం అందించి తమ భూమిలో పంట వేసుకునేందుకు సహకారం అందించాలని కోరుతున్నాము.

– దుర్గం సతీష్, భాదితుడు

## ఏసీబీ వలలో రెవెన్యూ అవినీతి చాప



**ప్రజాజ్యోతి జూలై 4 (చెన్నూరు) :** 10వేల రూపాయల లంచం తీసుకుంటూ కోటపల్లి డిప్యూటీ తహసీల్దార్ నవీన్, అటెండర్ అంజన్న ఏసీబీ అధికారులకు పట్టుబడగా స్థానికంగా దుమారం లేపింది. పట్టా పాసు బుక్ మంజూరు చేసేందుకు డీటీ నవీన్ ఓ రైతును 15వేల రూపాయలు డిమాండ్ చేయగా, 10వేల రూపాయలకు ఒప్పందం కుదుర్చుకొని భాదితుడు ఏసీబీని ఆశ్రయించాడు. శుక్రవారం రోజున కోటపల్లి తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో డీటీ నవీన్ సూచన మేరకు అటెండర్ అంజన్న రైతు వద్ద నుండి 10వేల రూపాయలు తీసుకుంటుండగా అప్పటికే మాటు వేసిన ఏసీబీ అధికారులు అంజన్నను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని డీటీ నవీన్ మరియు అంజన్నలను అదుపులోకి తీసుకున్నారు. అమాయక ప్రజలను లంచాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తే ఉపేక్షించేది లేదని, ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు లంచం డిమాండ్ చేస్తే ప్రతీ ఒక్కరూ భాధ్యతగా 1064 నెంబరుకు సమాచారం అందిస్తే వారిని పట్టుకొని కఠిన చర్యలు తీసుకుంటామని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఏసీబీ డీఎస్పీ మధు పేర్కొన్నారు.

## గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ప్రజలు ఇక్కట్లు

### ఎమ్మెల్యే పాయల శంకర్



**ఆదిలాబాద్ బ్యూరో జులై 4, (ప్రజా జ్యోతి):** గత ప్రభుత్వం నిర్లక్ష్యం కార ణంగా ఆదిలాబాద్ లోని మె జార్టీ వార్డులలో రోడ్లు, మురికి కాలువలు లేక ప్రజలు తీవ్ర ఇ బ్బందులు ఎదుర్కొం టున్నారని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. మున్సిపల్లో వీలినమైన వార్డుల పరిస్థితి మరింత ఘోరంగా ఉం దన్నారు. ప్రత్యేక తెలంగాణ వ స్తే అభివృద్ధి జరుగుతుంది ఆ శించినా ఏ మాత్రం జరగలేదని ఆరోపించారు.ఈ మేరకు గురువారం పట్టణంలోని టైలర్స్ కాలనీ రోడ్డును ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సంద ర్భంగా స్థా నికంగా నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి కాలనీవాసు లు తీసుకెళ్లారు. రోడ్లు గుంత లుగా మారడంతో తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నా మన్నారు. సానుకూ లంగా స్పందించి న ఎమ్మెల్యే రోడ్లు, వార్డుల అ భివృద్ధి తోపాటు మౌలిక సదు పాయాల కల్పనకు తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి పనులు చేపడతామని పేర్కొన్నారు. వీ రితో పాటు బిజెపి నాయకు లు లాలా మున్నా, ఆకుల ప్రవీ ణ్, కృష్ణ యాదవ్, శరత్, సూ ర్య, కిరణ్, శివ తదితరులు పా ల్గొన్నారు.

## ఫిర్యాదుతో స్పందించి బాధితుని సంజాయించిన డిఎల్పిఓ



**ఖానాపూర్ జూలై 4 (ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ మండలం బీర్నంది గ్రామానికి చెందిన అఖిల్ రెడ్డి తన ఇంటి పక్కన ఉన్న డ్రైనేజీ విషయంపై జిల్లా కలెక్టర్ నిర్మల్ కార్యాలయంలో చేసిన ఫిర్యాదు పై స్పందించి కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం నిర్మల్ డీఎల్పిఓ అజీజ్ ఖాన్ విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా డిఎల్పిఓ మాట్లాడుతూ డ్రైనేజీ ఒకే వైపు ఉండడం వల్ల వర్షపు నీరు ఎక్కువ వస్తుందని దానివల్ల అపరిశుభ్రత ఏర్పడుతుంది అని పారిశుధ్య సమస్య తలెత్తకుండా తాత్కాలికంగా చర్యలు చేపడతామని సమస్య పరిష్కారం అయ్యేవరకు సమయమనం పాటించాలని ఇరువురికి సర్ది చెప్పారు. ఇరువురి మధ్యలో ఆర్ అండ్ బి రోడ్డు ఉన్నందున ఆ డిపార్ట్మెంట్ పర్మిషన్ లేకుండా ఎటువంటి చర్యలు చేపట్టిన చర్యలు ఉంటాయని ఇరువురికి తెలిపారు. అధికారులతో డ్రైనేజీ వాటర్ రోడ్డు పైకి రాకుండా చూసుకొవాలని సమస్య పరిష్కారానికి తగు విషయాలు సూచించాలని అన్నారు. డ్రైనేజీ వాటర్ సమస్య ఉన్నందున ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకునే విధానం చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ రత్నాకర్ రావు, పంచాయతీ సెక్రటరీ దేవేందర్ రెడ్డి, నాయకులు శ్రీధర్ గౌడ్, మిట్టపెల్లి రవి, పీలీ మల్లేష్ కారోబర్ హరీష్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజమౌళి, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టులకు సింగరేణి క్వార్టర్లు కేటాయించాలి



**బెల్లంపల్లి, జూలై 04 (ప్రజాజ్యోతి):** వర్కింగ్ జర్నలిస్టులకు సింగరేణి క్వార్టర్లు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) మంచిర్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మిట్టపల్లి మధు, సత్య గౌడ్ ఆధ్వర్యంలో సింగరేణి కాలరీస్ మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ కు వినతి పత్రం శుక్రవారం ఇచ్చారు. జర్నలిస్ట్ లకు సింగరేణి సంస్థ క్వార్టర్లు కేటాయించాలని కోరామని తెలిపారు.





# సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**కాగజ్ నగర్ రూరల్, జూలై 4 (ప్రజాజ్యోతి ):** సమాజంలోని అన్ని వర్గాలకు అన్ని రంగాలలో సమాన అవకాశాలు కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రి అన్నారు. శుక్రవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలోని ఎస్.పి.ఎం. క్లబ్ లో ఏర్పాటు చేసిన దివ్యాంగులకు ట్రై సైకిల్ పంపిణీ కార్యక్రమంలో కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, యూనిట్ హెడ్ ఎ.కె. మిశ్రా లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగుల అవసరాలను తీర్చడంలో సమాజంలో ప్రతి ఒక్కరికి బాధ్యత ఉంటుందని, సామాజిక సంక్షేమం పట్ల సిర్పూర్ పేపర్ మిల్ యాజమాన్యం తమ నిబద్ధతను చాటిందని అభినందించారు. అనంతరం 20 మంది దివ్యాంగులకు మోటార్ ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్. పి. ఎం. జనరల్ మేనేజర్లు, విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లక్కీషా అడుగు జాడల్లో నడవాలి

**నార్నూర్ జులై 04(ప్రజా జ్యోతి):** నేటి సమాజానికి వ్యాపార వార్తకాన్ని నేర్పిన లక్కీషా బంజారా అడుగు జాడల్లో నడవాలని సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ అన్నారు. నార్నూర్ మండల కేంద్రంలో లక్కీషా బంజారా 445వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అయన విగ్రహానికి పూల మాల ఘన నివాళులు అర్పించారు. యువతకు ఆదర్శప్రాయుడని అన్నారు. కార్యక్రమలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జనార్దన్ రాథోడ్, బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు రెడ్డీ నాయక్, ఇంచార్జ్ చైర్మన్ సురేష్ ఆడే, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ షేక్ దాదే అలీ, దళిత రత్న నర్సింగ్ మోరే, పెసా చైర్మన్ సికిందర్ రాథోడ్, యశ్వంత్ రావ్ చౌహన్,సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఊర్వేత రూప్ దేవ్, కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు వసంత్ ఆడే, సుభాష్ రాథోడ్, బాణోత్ రామారావ్, డైరెక్టర్ కైలాష్, బి ఆర్ యస్ జనరల్ సెక్రటరీ సయ్యద్ ఖాసీం, షేక్ అహ్మద్ విశ్వనాథ్,చౌహన్ భీక్కు, ప్రకాష్ చౌహన్,పవార్ మోహన్,విజయ్, షేక్ అహ్మద్,రాథోడ్ అశోక్, దిలీప్ తదితరులున్నారు.



## జోగు రామన్న జన్మదిన వేడు కల్లో ఇప్ప పువ్వు లడ్డు తో కేక్ తయారు చేసిన గెడం లీలావతి



**ఆదిలాబాద్ బ్యూరో జులై 4 (ప్రజా జ్యోతి):** అదిలాబాద్ మాజీ మంత్రి, బి ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జోగు రామన్న జన్మదిన వేడుకల్లో ఇప్పపువ్వు లడ్డు తో లీలా వతి బృందం కేక్ త యా రు చేశారు. శుక్రవారం అది లా బాద్ జిల్లా కేంద్రంలో ఎస్టియు భవనంలో జోగు రామన్న జన్మ దిన వేడుకల్లో ఆదివాసి ఆహా రమైన ఇప్పపువ్వు లడ్డు కేక్ కటింగ్ చేసి తినిపించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ ఇప్పపు కేక్ చాలా బాగుంది అని కొనియాడారు ప్రకృతి సిద్ధ మైన ఆహారాన్ని అందరూ తి నాలని తెలిపారు. ఈ కార్య క్ర మంలో మాజీ డిసిసి డైరెక్టర్ మెస్రం పరమేశ్వర్, మాజీ ఎం పీటీసీ చించు ఘూట్, కుమ్ర జంగు బాబు రైతు బంధు కమి టీ సభ్యులు కుమ్ర రాజు పటేల్ గెడంరాము మోతిరామ్ బిఆర్ ఎస్ ఎస్టీ సెల్. సాయికుమార్ తదితరులు ఉన్నారు.

## కంది శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యం లో ఛలో హైదరాబాద్

**ఆదిలాబాద్ టౌన్ జులై 4, (ప్రజా జ్యోతి):** హైదరాబాదులోని ఎల్బీ స్టేడి యంలో శుక్రవారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షు లు మల్లికార్జున ఖర్గే నేతృత్వం లో జరగనున్న జైబాపు, జైభీమ్, జై సంవిధాన్ సమావేశా నికి ఆదిలాబాద్ అసెంబ్లీ ని యోజకవర్గం నుండి గ్రామస్థా యి నేతలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. పార్టీ అసెంబ్లీ ఇంచార్జ కంది శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో నాలుగు బస్సులు, 18 కార్లలో దాదా పు 320 మంది గ్రామ స్థాయి ముఖ్య నేతలు హైదరాబాద్‌కు తరలి వెళ్లారు.



# ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**కొమరం భీం జిల్లా ప్రతినిధి , జూలై 4 (ప్రజాజ్యోతి ):** కొమరం భీమ్ జిల్లాలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని మండల తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మండల పంచా యతీ అధికారులు, హౌసింగ్ ఇంజనీర్లు, పంచాయతీ కార్యదర్శులు వైద్యాధికారులు, వ్యవసాయ శాఖ అధికారులతో రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిశీలన, 3 నెలల సన్న బియ్యం పంపిణీ, వన మహెూత్సవం- 2025లో మొక్కలు నాటుట, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, వర్షాకాలంలో వ్యాధులను నియంత్రణ గురుకులాల పర్యవేక్షణ పంచాయితీలలో పారి శుధ్యం ఖరీఫ్ లో యూరియా, డి.ఎ.పి. లను అవసరమైన మేర సమకూర్చడం వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులలో జిల్లాలో 4 వేల 200 దరఖాస్తులు వచ్చాయని ప్రతి దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకో వాలని తిరస్కరించినట్లయితే తిరస్కరణకు సంబం ధించిన కారణాలను దరఖాస్తుదారుడికి వివరించాలని తెలిపారు న్యాయపరంగా పరిష్కరించే దరఖాస్తులను ఈ నెల 15వ తేదీ వరకు పూర్తి చేయాలని ప్రతి దరఖాస్తుదారుడికి నోటీసులు అందించి క్షేత్రస్థాయిలో పరిశీలించాలని తెలిపారు. సన్న బియ్యం పంపిణీలో 3 నెలల కోటా సి.ఎం.ఆర్. బియ్యంపై సంబంధిత రైతు మిల్లుల యజమానులతో సమీక్షించాలని తెలిపారు ప్రభుత్వం చేపట్టిన వన మహెూత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాకు కేటాయించిన 51 లక్షల మొక్కలు నాటేందుకు ప్రణా ళిక సిద్ధంగా ఉంచాలని, ప్రతిరోజు ప్రభుత్వ శాఖల ఆధ్వర్య ంలో మొక్కలు నాటే లక్ష్యాలను పూర్తి చేయాలని, ఉపాధి హామీ కూలీలతో ప్రతిరోజు గుంతలు తవ్వించాలని తెలిపారు ప్రభుత్వ కార్యాలయాలు విద్యా సంస్థల ప్రదేశాలను గుర్తించి మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పైలెట్ గ్రామాలతో పాటు మిగతా గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలని మార్కవుట్, బేస్ మెంట్ లెవెల్, స్లాబ్ లెవెల్ వరకు పూర్తయిన గృహాల వివరాలు సేకరించి సంబంధిత లబ్ధిదారుడి ఖాతాలో నిధులు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తుందని లబ్ధిదారులకు వివరించి నిబంధనల ప్రకారం ఇంటి నిర్మాణం చేపట్టి త్వరగా పూర్తి చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. అటవీశాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా గ్రామాలలో మున్సిపాలిటీలలో ప్రతిరోజు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, వారంలో ప్రతి మంగళవారం, ప్రతి శుక్రవారం డ్రై డేలు నిర్వహించాలని తెలిపారు. దోమల వృద్ధిని నియంత్రించేందుకు నీటి నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని, ఆయిల్ బాల్స్, బీజింగ్ పౌడర్ పిచికారి చేయాలని తెలిపారు. వ్యాధుల నివారణకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఇతర శాఖల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా నెలలు నిండిన గర్భిణులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని వైద్యాధికారులకు సూచించారు. ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు గురుకులాలను సందర్శించి సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు ఏకరూప దుస్తులు, నాణ్యమైన విద్యను అందించాలని తెలిపారు. జిల్లాలోని రైతులకు పంట సాగు కొరకు యూరియా డి.ఎ.పి. కొడత లేకుండా అవసరమైన మేరకు అందుబాటులో ఉండే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు నిత్యం పర్యవేక్షించాలని తెలిపారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తరావు, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, వ్యవసాయ శాఖ ఎ.డి. మిలింద్, హౌసింగ్ పి. డి. వేణుగోపాల్, వ్యవసాయ, తదితరులు పాల్గొన్నారు.



